క్లుప్తంగా

భూమి పూజ



నర్మెట: మండలంలోని మచ్చుపహాడ్‌లో నూతనంగా నిర్మించ తలపెట్టిన పోచమ్మతల్లి, బీరప్పల ఆలయాల నిర్మాణానికి ఆదివారం భూమి పూజ చేశారు. సర్పంచ్ రామిని శివరాజ్ నిర్వహించిన కార్యక్రమంలో ఎంపీపీ తేజావత్ గోవర్ధన్, ఉప సర్పంచ్ కొంపెల్లి రాజు, ఉమ్మడి మండలాల కన్వీనర్ పెద్ది రాజిరెడ్డి, మాజీ సర్పంచ్‌లు గొల్లపల్లి కుమారస్వామి, భూక్య జయరాం, యాదయ్య, వార్డు సభ్యులు వెంకటయ్య, కురుమ సంఘం నాయకులు, ప్రజలు పాల్గొన్నారు.

క్యాలెండర్ ఆవిష్కరణ

స్టేషన్‌ఘన్‌పూర్: ఎమ్మెల్సీ కడియం శ్రీహరి చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలకు సంబంధించిన వివరాలు, ఫొటోలతో కడియం యువసేన ఆధ్వర్యంలో ముద్రించిన క్యాలెండర్లను డివిజన్ కేంద్రంలో ఆదివారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా బీఆర్‌ఎస్ జిల్లా సీనియర్ నాయకుడు చింతకుంట్ల నరేందర్ రెడ్డి, రాష్ట్ర రైస్ మిల్లర్ల అసోసియేషన్ ఉపాధ్యక్షుడు బెలిదె వెంకన్నగుప్తా మాట్లాడారు. సీఎం కేసీఆర్ నాయకత్వంలో దేశంలో తెలంగాణ నంబర్‌వన్‌గా అభివృద్ధి చెందుతుందన్నారు. బూర్ల శంకర్, పోగుల సారంగపాణి, అనుమాండ్ల మల్లేశం, జీడది ప్రసాద్, పల్లె శ్రీనివాస్, మేకల శ్రీకాంత బూర్ల రాజు, అన్నెపు కుమార్, సింగపురం రవి, యేసురత్నం, యాదయ్య, దేవేందర్ పాల్గొన్నారు.

బాల్య వివాహాలను అరికట్టాలి

చిల్పూర్: బాల్య వివాహాలను అరికట్టాలని ఎఫ్‌ఎంఎం సాంఘిక సేవాసమితి గర్ల్స్ అడ్వకేర్స్ యాక్షన్ ప్రాజెక్టు కోఆర్డినేటర్ బత్తుల కరుణ అన్నారు. మండల కేంద్రంలో చిల్పూరుగుట్ట శ్రీబుగులు వేంకటేశ్వరస్వామి ఆలయ ప్రాంగణంలో ఆదివారం జీఏఏ కార్యక్రమంలో భాగంగా ఆలయ ప్రధాన అర్చకులు రవీందర్ శర్మ ఆధ్వర్యంలో భక్తుల సమక్షంలో బాల్య వివాహాలు–వాటి పరిణామాలపై అవగాహన నిర్వహించారు. ప్రాజెక్టు అధికారి ఎర్ర శ్రీకాంత్, ఆలయ సిబ్బంది అడెపు రమేష్, శ్రీలత, వీరన్న, మల్లికార్జున్, మహేష్, స్వరూప, శ్రీలత, వసంత, లక్ష్మి, కృష్ణ, రాజేష్,విశాల్, హరిశంకర్ పాల్గొన్నారు. అనంతరం ఆలయ ఆవరణలో ఫ్లెక్సీలను ఏర్పాటు చేశారు.

భగవద్గీత పఠనంతో ఆధ్యాత్మిక జ్ఞానం

జనగామ రూరల్: భగవద్గీత పఠనంతో ప్రతి ఒక్కరికీ ఆధ్యాత్మిక జ్ఞానం పెరుగుతుందని హిందూ జ్ఞాన వేదిక భువనగిరి కమిటీ అధ్యక్షుడు దేవేందర్ అన్నారు. ఆదివారం త్రైత సిద్ధాంత ప్రబోధానంద యోగీశ్వరుల ఆశీస్సులతో మండలంలోని పెద్దరాంచర్లలో భగవద్గీత గ్రంథాల ప్రచారం చేపట్టారు. శంకర్, లక్ష్మీనారాయణ, లింగస్వామి, నరేష్, బుచ్చిరాములు, ఉపేందర్, సాయికిరణ్, ప్రసాద్, జస్వంత్, లత, ధనలక్ష్మి, లలిత, రేణుక పాల్గొన్నారు.

పందుల గోల..



జనగామ: పట్టణంలోని 30 వార్డుల్లో సంచరిస్తున్న పందులతో ప్రజారోగ్యం ఆందోళనకరంగా మారిపోతుంది. పందులను ఊరి బయట పెంచుకోవాలని పెంపకం దారులకు అధికారులు గతంలోనే చెప్పినా.. అవేమీ పట్టించుకోవడం లేదు. దీంతో వార్డుల పరిధిలోని పరిసరాలను అపరిశుభ్రంగా మార్చేస్తున్నాయి. 5వ వార్డు(బాణాపురం)తో పాటు పలు కాలనీల్లో పందుల సంచారం రోజురోజుకు పెరిగిపోతున్నాయి. పందులు నుంచి కాపాడాలని వార్డుల స్థానికులు విజ్ఞప్తి చేస్తున్నారు.

వామ్మో కోతులు



బచ్చన్నపేట: మండల కేంద్రంలో కోతుల బెడద తీవ్రంగా ఉంది. వానరాల గుంపు వస్తే చాలు షాపుల యజమానులు ఇబ్బందులు పడుతున్నారు. కోతులు కనిపించగానే దుకానాలు బంద్ చేయండి అంటూ కేకలు వేస్తున్నారు. కోతులు వ్యవసాయ బావుల వద్ద పంటపొలాలను నష్టం చేయడమే కాకుండా గ్రామాల్లో ఇళ్లపై కూడా దాడులు చేస్తున్నాయి. మండల కేంద్రంలో గుంపులుగా వానరాలు సంచరిస్తూ దుకాణాల్లోని తినుబండారాలు ఎత్తుకెళ్తున్నాయి. వాటిని వెళ్లగొట్టేందుకు ప్రయత్నిస్తే మనుషులపై దాడి చేస్తున్నాయి. సంబంధిత అధికారులు కోతుల నివారణకు చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

ఆలయాల్లో భక్తుల పూజలు

జనగామ: మాఘశుద్ధ పౌర్ణమిని పురస్కరించుకొని జిల్లా వ్యాప్తంగా ఆలయాల్లో భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అలాగే పలు గ్రామాల్లోని సమ్మక్క–సారలమ్మల గద్దెల వద్ద అమ్మవార్లకు మొక్కులు చెల్లించారు. దీంతో ఆదివారం జిల్లాలో పండుగ వాతావరణం నెలకొంది. పట్టణంలోని హనుమకొండ రోడ్ శ్రీరాంనగర్ కాలనీ మూల బావి శ్రీఅభయాంజనేయ స్వామి దేవాలయంలో పంచామృత, ఫలరస, పంచసూక్త అభిషేకాలను వైభవంగా నిర్వహించారు. స్వామి విశేష అలంకరణలో భక్తులకు దర్శనమిచ్చారు. అనంతరం రామ అష్టోత్తర శతనామావళి పూర్వక అర్చనలు జరిపారు. ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు, భక్తులు, మహిళలు గజ్జెల నర్సిరెడ్డి, కందాడి మల్లారెడ్డి, పాశం శ్రీశైలం, జక్కా ఉపేందర్ రెడ్డి, యెలసాని కృష్ణమూర్తి, జక్కా నర్సిరెడ్డి, యాదగిరి, రాంరెడ్డి, సంజీవరెడ్డి, హనుమారెడ్డి, కుర్రేముల సత్యనారాయణ, జివిలికపల్లి సత్యనారాయణ, మధుసూదన్ తదితరులు పాల్గొన్నారు.

వేడుకగా బ్రహ్మోత్సవాలు

పట్టణంలోని పోలీస్‌స్టేషన్ ఏరియా శ్రీ భూనీళా చెన్నకేశవ స్వామి ఆలయంలో అధ్యయనోత్సవ వార్షిక బ్రహ్మోత్సవాలు అంగరంగ వైభవంగా జరుగుతున్నాయి. ఈ నెల 1 నుంచి 11వ తేదీ వరకు జరిగే బ్రహ్మోత్సవాల్లో భాగంగా వేదపండితుల మంత్రోచ్ఛరణల నడుమ ప్రత్యేక పూజా కార్యక్రమాలను నిర్వహించారు. భక్తులు పెద్దసంఖ్యలో పాల్గొన్నారు.

భక్తిశ్రద్ధలతో వేంకటేశ్వర స్వామి కల్యాణం

పాలకుర్తిటౌన్: మండలంలోని తొర్రూరులో గుట్టపై మాఘశుద్ధ పౌర్ణమి సందర్భంగా శ్రీవేంకటేశ్వర స్వామి కల్యాణం వైభవంగా నిర్వహించారు. ఆదివారం గ్రామ పంచాయతీ పాలకవర్గం, దేవస్థానం కమిటీ ఆధ్వర్యంలో గుట్టపై కొలువై ఉన్న శ్రీవేంకటేశ్వర స్వామి, మల్లికార్జున స్వామి వారల కల్యాణాన్ని రామవరం గ్రామానికి చెందిన పండితుడు రఘుశర్మ నిర్వహించారు. కల్యాణ మహోత్సవానికి తొర్రూరుతో పాటు చుట్టుపక్కగ్రామాల నుంచి అధిక సంఖ్యలో భక్తులు తరలివచ్చి తిలకించారు. అనంతరం మల్లికార్జున స్వామి ఆలయంలో భక్తులు పట్నాలు వేసి మొక్కులు చెల్లించుకున్నారు. గుట్ట కింద ఎల్లమ్మ తల్లికి మహిళలు బోనాలు సమర్పించారు. ఈ కల్యాణ మహోత్సవంలో సైంటిస్టు పొట్లపల్లి రాజేంద్రకుమార్ దంపతులు..స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. సర్పంచ్ నాయిని ఎల్లారెడ్డి, ఎంపీటీసీ కౌసల్య, ఆలయ కమిటీ అధ్యక్షుడు గోనె మైసిరెడ్డి, ప్రధాన కార్యదర్శి పెండ్లి ఎల్లయ్య, మాజీ ఎంపీటీసీ చిదురాల ధనుంజయ, రాంరెడ్డి, ఎల్లారెడ్డి, ఉపసర్పంచ్ సోమనర్సయ్య, కమిటీ సభ్యులు అబ్బయ్య, బక్కయ్య, గోనే బాబు పాల్గొన్నారు.

పాండురంగ స్వామి కల్యాణం

జఫర్‌గఢ్: తిమ్మంపేటలో శ్రీపాండురంగస్వామి ఆలయంలో భక్తిశ్రద్ధలతో పాండురంగ స్వామి కల్యాణ మహోత్సవాన్ని అర్చకులు పుణ్యమూర్తిశర్మ నేతృత్వంలో నిర్వహించారు. అనంతరం ఉత్సవ విగ్రహాలను ఊరేగించారు. తాళ్లపల్లి బుచ్చయ్య, గౌడ సంఘం అధ్యక్షుడు తాళ్లపల్లి మహేందర్, మల్లం రాజమౌళి, నరహరి, హరికిషన్, నారాయణ, యాకస్వామి, కర్ణాకర్, సాయిలు పాల్గొన్నారు.

వైభవంగా కంఠమహేశ్వరస్వామి ఉత్సవాలు

చిల్పూర్: చిన్నపెండ్యాలలో మూడు రోజుల పాటు నిర్వహించే శ్రీ కంఠమహేశ్వరస్వామి ఉత్సవాలు వైభవంగా ప్రారంభమయ్యాయి. ఉదయం గౌడ సంఘం అధ్యక్షుడు తాళ్లపల్లి సాంబయ్యవెంకటేశ్వర్లు గౌడ్, ఉపాధ్యక్షుడు పూజారి రాజ్‌మోహన్, కార్యదర్శి రామనారాయణ, కోశాధికారి తాళ్లపల్లి క్రాంతికుమార్‌గౌడ్ ఆధ్వర్యంలో ప్రతీ గౌడ కులస్తుడి ఇంటి నుంచి జలబిందెలతో ఆలయానికి చేరుకున్నారు. అనంతరం ఎల్లమ్మ, కంఠమహేశ్వరస్వామి విగ్రహాలకు జలాభిషేకం చేశారు. బాలమల్లు, మొగిళి, రవి, రామ్‌చరణ్, లక్ష్మీనారాయ తదితరులు పాల్గొన్నారు.

అమ్మవార్లకు పూజలు

స్టేషన్‌ఘన్‌పూర్: మండలంలోని ఇప్పగూడెం–రంగరాయగూడెం శివారు శ్రీ చింతగట్టు సమ్మక్క–సారలమ్మ గద్దెల వద్ద ఆదివారం భక్తులు ప్రత్యేక పూజలు చేశారు. మినీ జాతరను పురస్కరించుకొని జాతర కమిటీ మాజీ చైర్మన్‌లు మందపురం ఎలగౌడ్, కత్తుల కట్టయ్య, పూజారులు, గ్రామపెద్దలు, భక్తుల సమక్షంలో అమ్మవార్ల గద్దెల వద్ద విశేష పూజలు చేపట్టారు. అమ్మవార్లకు భక్తులు బంగారం (బెల్లం) సమర్పించి కొబ్బరికాయలు కొట్టి మొక్కులు చెల్లించుకున్నారు.

బచ్చన్నపేటలో..

బచ్చన్నపేట: మండలంలోని పలు గ్రామాల్లో ఆదివారం సమ్మక్క–సారలమ్మలకు ప్రత్యేక పూజలు చేశారు. సమ్మక్క–సారలమ్మ మినీ మేడారం జాతరను పురస్కరించుకొని ప్రజలు ఇళ్లలో సమ్మక్క–సారలమ్మ చిత్రపటాల వద్ద ప్రత్యేక పూజలు నిర్వహించారు.



జనగామ: ఆలయంలో పూజ చేస్తున్న భక్తులు



జఫర్‌గఢ్: శ్రీపాండురంగ స్వామి కల్యాణంలో..



అమ్మవార్ల గద్దెల వద్ద భక్తుల పూజలు



పాలకుర్తి టౌన్: వేంకటేశ్వరస్వామి కల్యాణం నిర్వహిస్తున్న వేదపండితులు



జలబిందెలతో వస్తున్న గౌడ కులస్తులు

ఎన్నిక

కొడకండ్ల: మండల రేషన్‌డీలర్ల సంఘం నూతన కార్యవర్గాన్ని ఆదివారం మండలకేంద్రంలో డీలర్లు ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా ఎలపాటి ఇంద్రారెడ్డి, ప్రధాన కార్యదర్శిగా భూక్య రవీందర్, ఉపాధ్యక్షుడిగా దూదిమెట్ల సోనాబాబు, కోశాధికారిగా ఎడెల్లి యాకయ్య, కన్వీనర్‌గా దేశగాని ఎల్లయ్య ఎన్నికయ్యారు.

ఆలయ కమిటీ..

జనగామ రూరల్: జనగామ పట్టణంలోని వీవర్స్ కాలనీ శ్రీబాల భక్తాంజనేయ సహిత మార్కండేశ్వర స్వామి దేవాలయ నూతన కమిటీని ఆదివారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా ఎనగందుల కృష్ణ ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా కృష్ణ మాట్లాడుతూ తన ఎన్నికకు సహకరించిన వారికి కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం మాజీ అధ్యక్షుడు గుర్రం అనిల్‌ను ఘనంగా శాలువాతో సన్మానించారు.

13 నుంచి రిలే నిరాహార దీక్షలు

జఫర్‌గఢ్: గొల్ల కురుమల సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ ఈ నెల 13, 14 తేదీల్లో జిల్లా కలెక్టరేట్ ఎదుట చేపట్టనున్న రిలే నిరహార దీక్షలను విజయవంతం చేయాలని గొర్రెలు, మేకల పెంపకందారుల సంఘం జిల్లా కార్యదర్శి సాదం రమేష్ పిలుపునిచ్చారు. ఈ మేరకు సంఘం ఆధ్వర్యంలో మండల కేంద్రంలో రామాలయం వద్ద ప్రత్యేక సమావేశాన్ని ఆదివారం నిర్వహించారు. ఈ సందర్భంగా రమేష్ మాట్లాడుతూ అనేక సమస్యలతో గొల్ల కురుమలు ఇబ్బందులు పడుతున్నారన్నారు. ప్రభుత్వం ఇప్పటి వరకూ పెండింగ్‌లో ఉన్న గొర్రెల పంపిణీని చేపట్టలేదన్నారు. పాత పద్ధతిలో గొర్రెల పంపిణీకి బదులు నగదు బదిలీ చేయాలన్నారు. సంఘం నాయకులు రాజబీరయ్య, అజయ్, రాజు, కుమారస్వామి, అనిల్, రాజు, మల్లేశం, నాగరాజు, రాజు పాల్గొన్నారు.

ప్రభుత్వ భూమిలో వెలిసిన గుడిసెలు



ప్రభుత్వ స్థలంలో ఏర్పాటు చేసిన గుడిసెలు

తరిగొప్పుల: మండలకేంద్రంలోని గ్రామ కంఠం (ప్రభుత్వ భూమి)లో రాత్రికి రాత్రే గుడిసెలు వెలిశాయి. గ్రామ రెవెన్యూ పరిధిలోని 884 సర్వేనంబర్‌లో మహాత్మా జ్యోతిరావు పూలే నగర్ గుడిసె వాసుల సంఘం తరిగొప్పుల గ్రామ కమిటీ ఆధ్వర్యంలో ఎస్సీ, బీసీ కులస్తులు ఆదివారం గుడిసెలు వేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అర్హులైన నిరుపేదలకు ఇళ్ల స్థలాలు మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. కాగా, విషయం తెలుసుకున్న తహసీల్దార్ బాశెట్టి హరిప్రసాద్, సీఐ నాగబాబు ప్రభుత్వ భూమిలో చట్ట వ్యతిరేకంగా ఎవరూ గుడిసెలు వేయరాదని, వెంటనే ఖాళీ చేయాలని హెచ్చరించారు. ఎస్సై దూదిమెట్ల నరేష్ తదితరులు పాల్గొన్నారు.

పేదలకు న్యాయం చేసేందుకే భూపోరాటాలు

చిల్పూరు: ప్రభుత్వాలు మారుతున్నా నిరుపేదల జీవితాలు మారడం లేదని, నేటికి పూరి గుడిసెల్లోనే నివాసం ఉంటున్నారని.. వారికోసమే సీపీఐ భూపోరాటాలకు సిద్ధమైందని జిల్లా సహాయ కార్యదర్శి పోతూరి సుగునమ్మ అన్నారు. మండలంలోని శ్రీపతిపల్లి–కొండాపూర్ గ్రామాల మధ్య ఉన్న సర్వేనంబర్ 70 ప్రభుత్వ పంచరాయి భూమిలో సీపీఐ వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో ఆదివారం జెండాలు పాతారు. ఈ సందర్భంగా సంఘం మండల అధ్యక్షుడు రాజ్‌కుమార్ అధ్యక్షతన ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. అర్హులైన పేదలకు భూమిని పంచుతామని అన్నారు. ఆదిసాయన్న, సొప్పరి సోమయ్య, పైస రాములు, మంగళపల్లి జనార్దన్, కుమారస్వామి పాల్గొన్నారు.



ప్రభుత్వ భూమిలో జెండాలు పాతిన సీపీఐ నాయకులు

హైమాస్ట్ లైట్ల ప్రారంభం



హైమాస్ట్ లైట్లను ప్రారంభిస్తున్న జెడ్పీ చైర్మన్

చిల్పూర్: మండలంలోని చిన్నపెండ్యాల గ్రామ సమీపంలోని గౌడ కులస్తుల కులదైవం ఎల్లమ్మ దేవాలయం ప్రాంగణంలో జెడ్పీ నిధులతో ఏర్పాటు చేసిన హైమాస్ట్ లైట్లను ఆదివారం జెడ్పీ చైర్మన్ పాగాల సంపత్‌రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేవాలయ అభివృద్ధితోపాటు కూడళ్లలో హైమాస్ట్ లైట్లను ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. ఎంపీటీసీ ఉమసమ్మయ్య, పెండ్యాల ఉపేందర్‌రావు, జనగాం యాదగిరి, జగన్నాథం, వెంకటేశ్వర్లు, తొళ్లపల్లి క్రాంతికుమార్ తదితరులు పాల్గొన్నారు.

నియోజకవర్గ అభివృద్ధికి కృషి

రఘునాథపల్లి: స్టేషన్‌ఘన్‌పూర్ నియోజకవర్గ అభివృద్ధికి ఎమ్మెల్సీ కడియం శ్రీహరి విశేష కృషి చేస్తున్నారని జిల్లా రైతుబంధు సభ్యుడు, మాజీ జెడ్పీటీసీ మారుజోడు రాంబాబు అన్నారు. ఆదివారం మండల కేంద్రంలో జరిగిన రఘునాథపల్లి, లింగాలఘణపురం మండలాల బీఆర్‌ఎస్ కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడారు. గ్రామాల్లో నెలకొన్న సమస్యల పరిష్కారానికి స్పందించే ఏకైక నాయకుడు కడియం అని పేర్కొన్నారు. వివిధ అభివృద్ధి పనుల కోసం కోట్లాది రూపాయలు మంజూరు చేశారని గుర్తు చేశారు. అభివృద్ధికి కొందరు గోబెల్స్ ప్రచారం చేయడం తగదన్నారు. మాజీ వైస్ ఎంపీపీ మల్కాపురం లక్ష్మయ్యగౌడ్, నాయకులు ఎదునూరి గట్టేశం, కొంసాని నర్సింహారెడ్డి, హుస్సేన్‌నాయక్, గైని శ్రీనివాస్, బంద కుమారస్వామి, ద్యావర యాకయ్య, బస్‌సూర్య, నర్సింహులు, బిక్కునాయక్, కొంకీస్ ప్రకాశ్‌రెడ్డి, నర్సింహ, విజయభాస్కర్, సిద్దులు, శివప్రసాద్ పాల్గొన్నారు.



మాట్లాడుతున్న రాంబాబు

అసత్య ప్రచారం చేస్తే సహించేది లేదు

స్టేషన్‌ఘన్‌పూర్: ఘన్‌పూర్ శివారులోని సర్వే నంబర్ 900లోని తమ వ్యవసాయ భూమి విషయమై కొందరు ఉద్దేశపూర్వకంగా అసత్య ప్రచారం చేస్తున్నారని, ఈ విషయమై ఎలాంటి విచారణకైనా సిద్ధమేనని మరకాల సరస్వతి, రిటైర్డ్ ఆర్మీ ఆఫీసర్ కృష్ణారెడ్డి అన్నారు. డివిజన్ కేంద్రంలో సరస్వతి, కృష్ణారెడ్డి దంపతులు ఆదివారం విలేకరులతో మాట్లాడుతూ వివరాలు తెలిపారు. సర్వే 900 లోని తమ భూమి రిజర్వాయర్ నిర్మాణంలో పోయిందని, కొత్తగా పాస్‌పుస్తకం సృష్టించి ఆక్రమిస్తున్నట్లు కొందరు ఉద్దేశపూర్వకంగా ఆరోపణలు చేస్తున్నారన్నారు. ఈ భూమి విషయమై తమవద్ద పూర్తి పత్రాలు ఉన్నాయని, అధికారులను తప్పుదోవ పట్టించేలా వ్యవహరిస్తూ తమను ఇబ్బందులకు గురిచేస్తున్నారని పేర్కొన్నారు. ఇలాంటి చర్యలు పునరావృతమైతే సహించేది లేదని, చట్టపరంగా వెళ్తామని వారు హెచ్చరించారు.

ఆత్మరక్షణకు కరాటే దోహదం



కరాటే శిక్షణ తరగతులను ప్రారంభిస్తున్న ఎస్సై

పాలకుర్తి: విద్యార్థులు ఆత్మరక్షణ కోసం కరాటే మార్షల్ ఆర్ట్స్, కర్రసామును నేర్చుకోవాలని ఎస్సై టి.శ్రీకాంత్, మహాత్మా హెల్పింగ్ హాండ్స్ వ్యవస్థాపకుడు గంటా రవీందర్, ఏఎంసీ చైర్మన్ ఎర్రబెల్లి రాఘవరావు అన్నారు. ఆదివారం మండలంలోని విస్నూరు ప్రాథమి, ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు న్యూ చైనీస్ స్టార్ కుంగ్‌ఫూకరాటే శిక్షణ తరగతులను వారు ప్రారంభించి మాట్లాడారు. ప్రతీ విద్యార్థి శారీరకంగా ధృడత్వం కలిగి ఉండాలని, చదువులో రాణించాలని అన్నారు. మాస్టర్ గబ్బెట దేవేందర్, సర్పంచ్ నకీర్త యాకయ్య, ఎంపీటీసీ యాకయ్య, ఎస్‌ఎంసీ చైర్మన్‌లు సోమయ్య, సంపత్, హెచ్‌ఎంలు నర్సయ్య, సోమన్న, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

మాజీ జెడ్పీటీసీకి మాతృవియోగం



అంతిమయాత్రలో ఎమ్మెల్యే రాజయ్య

రఘునాథపల్లి: మండలంలోని ఇబ్రహీంపూర్ గ్రామానికి చెందిన మాజీ జెడ్పీటీసీ, కాంగ్రెస్ నేత లింగాల జగదీష్‌చందర్‌రెడ్డికి మాతృవియోగం కలిగింది. అతని తల్లి లింగాల సుగుణాదేవి (82) ఆదివారం తెల్లవారుజామున హనుమకొండలో గుండెపోటుతో మృతి చెందింది. కాగా, సమాచారం తెలుసుకున్న ఎమ్మెల్యే తాటికొండ రాజయ్య, కాంగ్రెస్ నియోజకవర్గ ఇన్‌చార్జ్ సింగపురం ఇందిర, జిల్లా అధ్యక్షుడు జంగా రాఘవరెడ్డి, ఇతర పార్టీల నేతలు మృతదేహాన్ని సందర్శించి నివాళులర్పించారు. ఎమ్మెల్యేతోపాటు వివిధ మండలాలకు చెందిన వారు పెద్ద ఎత్తున అంతిమయాత్రలో పాల్గొని కన్నీటి వీడ్కోలు పలికారు. మాజీ పీసీసీ అధ్యక్షుడు పొన్నాల లక్ష్మయ్య మృతురాలి కుమారులు జగదీష్‌చందర్‌రెడ్డి, సతీష్‌చందర్‌రెడ్డి, సుభాష్‌చందర్‌రెడ్డిలను ఫోన్‌లో పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. ఎంపీపీ మేకల వరలక్ష్మి, గంగిడి నర్సింహారెడ్డి, లింగాజీ, కోళ్ల రవిగౌడ్, కీసర దిలీప్‌రెడ్డి, జోగారెడ్డి, హయతలి, బిర్రు నర్సింహులు, పేర్ని రవి, భాస్కర్‌రెడ్డి, గాదె రమేష్, మినుముల యాదవరెడ్డి, కొంసాని మదుసూదన్‌రెడ్డి, పోకల శ్రీనివాస్, గౌస్, నరేష్, భాస్కర్‌యాదవ్, షబ్బీర్, కర్ణాకర్‌రెడ్డి, శ్రీనివాస్ తదితరులు ఉన్నారు.

సంక్షిప్త సమాచారం

చేయూత

రఘునాథపల్లి: యాపలగడ్డతండాకు చెందిన వాంకుడోత్ శ్రీనివాస్ బుధవారం రఘునాథపల్లిలో జరిగిన రోడ్డు ప్రమాదంలో మృతి చెందాడు. మృతుడికి భార్య అనిత, ఒక కుమారుడు, కూతురు ఉన్నారు. స్నేహితుడి కుటుంబ ఆర్థిక ఇబ్బందుల సమాచారం తెలుసుకున్న 2001–02 టెన్త్ బ్యాచ్ స్నేహితులు అండగా నిలిచారు. ఆదివారం స్నేహితుడి కుటుంబ సభ్యులను పరామర్శించి రూ.25 వేల ఆర్థిక సాయం అందజేశారు.

బియ్యం వితరణ

జనగామ రూరల్: పట్టణానికి చెందిన సుంకరి గౌతమ్ పుట్టిన రోజు సందర్భంగా ఆదివారం పట్టణంలోని వర్ధణ్ అనాథాశ్రమంలో పవన్ కళ్యాణ్ హెల్పింగ్ పీపుల్స్ ఆధ్వర్యంలో 50 కిలోల బియ్యాన్ని గౌతమ్ తమ్ముడు దిలీప్ అందజేశారు. భాస్కర్, రాజశేఖర్, ఠాగూర్, రంజిత్‌సింగ్, శివ ఉన్నారు.

పరామర్శ

చిల్పూర్: మండలంలోని కృష్ణాజీగూడెం గ్రామానికి చెందిన మాజీ ఎంపీటీసీ మారపాక ఇసాక్ తల్లి ఎలిశమ్మ ఇటీవల అనారోగ్యంతో మృతి చెందింది. విషయం తెలుసుకున్న తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ ఉపాధ్యక్షుడు దొమ్మాటి సాంబయ్య ఆదివారం బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించారు. గట్టయ్య, పరమేష్, యాదగిరి, రాజు, పోలు రాజు, జక్కుల రామయ్య, ఐలయ్య ఉన్నారు.

పార్టీ బలోపేతానికి కృషి చేయాలి

చిల్పూర్: గ్రామాల్లో కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి కృషి చేయాలని మాజీ సర్పంచ్ రాంలాల్ అన్నారు. మండలంలోని ఫత్తేపూర్‌లో ఆదివారం స్టేషన్‌ఘన్‌పూర్ పీఏసీఎస్ డైరెక్టర్ ఊమ్లానాయక్ ఆధ్వర్యంలో గ్రామ శాఖ అధ్యక్షుడిగా లావుడ్యా రవి, ఉపాధ్యక్షుడుగా గద్ద అనీల్‌ను నియమించారు. ఈ సందర్భంగా రాంలాల్ మాట్లాడుతూ నేటి నుంచి ప్రారంభమయ్యే హాథ్ సే హాథ్ జోడో యాత్రలో ప్రతీ కార్యకర్త పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. భిక్షపతి, మధు, మాన్య భిక్షపతి, కొడపర్తి రవి, ధరావత్ రాజు, బాబురావు ఉన్నారు.

కాంగ్రెస్‌తోనే ప్రజాస్వామిక పాలన సాధ్యం

దేవరుప్పుల: కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలోనే ప్రజాస్వామిక పరిపాలన సాధ్యమని కాంగ్రెస్ జిల్లా నాయకుడు అల్లం ప్రదీప్‌రెడ్డి అన్నారు. ఆదివారం ఆయన మాట్లాడుతూ తెలంగాణలో రాచరికపు పాలనను అంతమొందించేందుకు సమ్మక్క–సారలమ్మ సాక్షిగా చేపట్టే కాంగ్రెస్ రాష్ట్ర అధినేత రేవంత్‌రెడ్డి పాదయాత్రలో అన్ని వర్గాల ప్రజలు పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

సత్కారం

జనగామ రూరల్: జనగామకు చెందిన ఎడ్ల శ్రీనివాస్ ఇటీవల తమిళనాడులో ఆసియా వేదిక్ కల్చర్ ఆధ్వర్యంలో డాక్టరేట్ అందుకున్నారు. కాగా, శ్రీనివాస్‌ను ఆదివారం సీఐ శ్రీనివాస్ యాదవ్, ఎస్సై దివ్య శాలువాతో సన్మానించి అభినందించారు. కౌన్సిలర్ శ్రీను, బీఆర్‌ఎస్ నాయకులు ప్రణీత్ రెడ్డి, నర్సింహులు, స్వామి పాల్గొన్నారు.

ఆర్థికసాయం

కొడకండ్ల: నర్సింగాపురం గ్రామానికి చెందిన మచ్చ ఉప్పలయ్య అనారోగ్యంతో మృతి చెందగా బాధిత కుటుంబానికి ఆదివారం సర్పంచ్ దండెంపల్లి శ్రీలత స్థానిక నాయకులతో కలిసి రూ.2,500 నగదు, 50 కిలోల బియ్యం అందజేశారు. ఉపసర్పంచ్ శ్రీనివాస్, యూత్ అధ్యక్షుడు సతీష్‌గౌడ్, భానుచందర్, మహేందర్, రాజాలు, వీరన్న, అంజయ్య, ప్రసాద్, రమేష్‌చందర్ ఉన్నారు.

లేగదూడల పంపిణీ

చిల్పూర్: ప్రతీ ఇంట్లో గోవులను పెంచుకోవడం ఎంతో లాభదాయకమని తెలంగాణ గోశాల రాష్ట్ర గౌరవ అధ్యక్షుడు మహేష్ అగర్వాల్ అన్నారు. కొండాపూర్‌లో ఆదివారం దళిత మహిళా గోరక్ష సమితి అధ్యక్షురాలు మోతె విజయరాణి ఆధ్వర్యంలో రెండు కుటుంబాలకు లేగదూడలను పంపిణీ చేశారు. సర్పంచ్ రజిత, రవీందర్, రోజ, సుధాకర్, ఎల్లయ్య, రాజు, కనుకయ్య, నర్సయ్య ఉన్నారు.



లేగదూడలను పంపిణీ చేస్తున్న అగర్వాల్

ఉద్యమకారులకు నంది అవార్డులు

లింగాలఘణపురం/పాలకుర్తి టౌన్: లింగాలఘణపురం మండలంలోని నేలపోగులకు చెందిన ఎంపీటీసీ గుగ్గిళ్ల నర్సయ్య, మండల కేంద్రానికి చెందిన గట్టగల్ల సంజీవ, డప్పు కళాకారుడు డప్పు నరేశ్, పాలకుర్తి మండలం దర్దపల్లికి చెందిన చిందుయక్షగాన కళాకారుడు గడ్డం జలందర్ నంది అవార్డులు అందుకున్నారు. ఆదివారం హనుమకొండలో తెలంగాణ ఉద్యమకళాకారుల ఐక్యవేదిక ఆధ్వర్యంలో ఆర్ట్స్‌అండ్‌సైన్స్ కాలేజీ ఆడిటోరియంలో ఈ అవార్డులను వారికి ప్రదానం చేశారు. కార్యక్రమంలో ఎమ్మెల్యే రాజయ్య, ప్రజాయుద్ధ నౌక గద్దర్, ప్రజాకవి, గాయకురాలు విమలక్క, ఏపూరి సోమన్న, గిద్దె రాంనర్సయ్య, పృథ్వీరాజ్, బుల్లెట్ వెంకన్న, రాజు చేతుల మీదుగా అవార్డులను అందుకున్నారు.



అవార్డు అందుకుంటున్న గడ్డం జలందర్



అవార్డు స్వీకరిస్తున్న ఎంపీటీసీ నర్సయ్య